పరీక్షల వేళ..

ఆత్మవిశ్వాసమే ఆయుధం!

365 రోజుల కృషిని మూడు గంటల్లో వ్యక్త పరచాలి. ఏడాది పాటు సాగిన కఠోర శ్రమ ఫలితాన్ని నిర్ణయించడానికి ఈ మూడు గంటలే ప్రామాణికం. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధమవుతోన్న విద్యార్థులందరికీ ఈ స్వల్ప వ్యవధే కీలకం. దీన్ని సద్వినియోగం చేసుకున్నవారిదే విజయం. ఇందుకు ఆత్మవిశ్వాసమే ఆయుధం.. సానుకూల దృక్పథమే ప్రేరణ.. ఈ రెండు అస్త్రాలతో పరీక్ష హాల్లోకి అడుగుపెట్టినవారికి.. ప్రతి ప్రశ్నకూ జవాబు దొరుకుతుంది. అన్ని సబ్జెక్టుల్లోనూ మెరుగైన స్కోరు కానుక అవుతుంది.

అందరికీ అదే ప్రశ్నపత్రం, అవే ప్రశ్నలు. ఏడాదిగా పరిచయం ఉన్నవే.. ఎన్నోసార్లు చదివినవే. అన్నీ వచ్చినవే. వాటిని అక్షరీకరించాలి. పరీక్షలంటే ఇంతే. మూల్యాంకనం చేసే మాష్టార్లకి మీరు రాసిన సమాధానాలే ప్రమాణాలు. మిమ్మల్ని మరో మెట్టుకి తీసుకెళ్లడానికే ఇదంతా. అందువల్ల ఎలాంటి పొరపాట్లకూ అవకాశం ఇవ్వరాదు. 'వచ్చినప్పటికీ.. రాయడం మర్చిపోయా', 'ఒత్తిడితో ఈ చిన్న తప్పు చేశా', 'నీరసంతో సరిగా రాయలేదు', 'సమయం సరిపోలేదు'.. ఇలా ఏ సాకులకూ అవకాశం లేదు.

ఈ సమాధాన పత్రాలను మీ ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయడం లేదు. వివరణ ఇవ్వడానికి అవకాశం లేదు. అందువల్ల శ్రద్ధతో జాగ్రత్తగా రాయాలి. గాభరా పడకుండా, తత్తరపాటు లేకుండా తెలిసినవన్నీ ఒక పద్ధతిగా పేర్చాలి. మూల్యాంకనం చేసినవారిని అవి హత్తుకోవాలి. ఏడాది పాటు ఏమి నేర్చుకున్నారో ఇప్పుడు కీలకం కాదు. ఒడిసిపట్టిన విజ్ఞానాన్ని ఎంత ప్రభావవంతంగా రాశారన్నదే ముఖ్యం. ఆందోళన చెందినా, ఒత్తిడికి గురైనా, మనసు పక్కకు మళ్లినా.. వచ్చిన ప్రశ్నలే ఇబ్బంది పెడతాయి. జవాబు తెలిసినప్పటికీ కలం ముందుకు కదలదు.

ఈ ఇబ్బందులేవీ లేకుండా పరీక్షలో విజయం సాధించడానికి.. ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, మానసిక సన్నద్ధత చాలా ముఖ్యం. వీటిని ఆచరించినవారు.. ఆనందంతో పరీక్షలు రాసి, సంతోషంతో బయటకు వస్తారు. ఫలితాలూ ఆశించినవే దక్కుతాయి.



పరీక్ష రోజు...

- అవసరమైనవన్నీ (హాల్ టికెట్, రెండు పెన్నులు, పెన్సిల్, రబ్బరు, నీళ్ల సీసా, రుమాలు, డబ్బులు...) ఉన్నాయో, లేవో పరిశీలించుకుని మీతోపాటు తీసుకువెళ్లండి.
- పరీక్షకు బయలు దేరే ముందు, వెళ్తున్న తోవలో ఏమీ చదవకుండా రిలాక్స్‌డ్‌గా ఉండండి.
- నిర్దేశిత సమయం కంటే కనీసం అర గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోండి.
- హాల్లోకి వెళ్లక ముందే కాలకృత్యాలు తీర్చుకోండి. ఇలాచేయడం వల్ల పరీక్ష మధ్యలో అవాంతరాలకు అవకాశం ఉండదు. సమయమూ కలిసొస్తుంది.
- పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాల్లోకి అడుగుపెట్టండి. రెండు మూడు సార్లు ఊపిరి బాగా పీల్చుకుని, నెమ్మదిగా వదలండి.
- ప్రశ్నపత్రం అందుకున్న తర్వాత అందులోని ప్రశ్నలన్నీ ఒకసారి చదవండి. కష్టమైన ప్రశ్నలు, సమాధానం తెలియనివి కనిపిస్తే అందోళన చెందకండి. మీకు కష్టంగా అనిపించినవి పరీక్ష రాస్తున్న మీ సహచర విద్యార్థులందరికీ కష్టంగానే ఉంటాయని తెలుసుకోండి.
- నిబంధనలేమీ లేకపోతే బాగా తెలిసిన ప్రశ్నతో జవాబు ప్రారంభించండి. ముఖ్యమైన అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి.
- అవసరమైన ప్రశ్నలకే సమాధానాలు రాయండి. సమయం మిగిలితేనే అదనపు సమాధానాల గురించి ఆలోచించండి.
- మధ్యలో జవాబు మర్చిపోతే కొంత సమయమే కేటాయించండి. అక్కడే ఆగిపోతే మిగిలిన వాటికి వ్యవధి సరిపోదు. అవసరమైనంత ఖాళీ వదిలి మరో ప్రశ్నలోకి వెళ్లండి. పరీక్ష చివరిలో ఇలా వదిలేసిన వాటి గురించి ఆలోచించండి.
- కనీసం పది నిమిషాల ముందైనా ప్రశ్నపత్రాన్ని పూర్తిచేయండి. అవసరమైన అన్ని ప్రశ్నలకూ జవాబులు రాశారో, లేదో సరిచూసుకోండి. ప్రశ్న సంఖ్య, సెక్షన్ కచ్చితంగా ఉన్నాయా, లేదా గమనించండి. ఎడిషనల్ పత్రాలు క్రమపద్ధతిలో పేర్చారో, లేదో పరిశీలించండి. హాల్ టికెట్ నంబర్ మరోసారి చెక్ చేసుకోండి.

పరీక్ష తర్వాత..

- పరీక్ష ముగియగానే ప్రశాంతంగా బయటకు వచ్చేయండి. ఎవరితోనూ జవాబుల గురించి చర్చించవద్దు. చేసిన తప్పులు గుర్తుచేసుకుని ఎందుకలా జరిగిందని ఆలోచిస్తూ, దిగులు చెందొద్దు. రాసిన జవాబు సరైనదా, కాదా తెలుసుకోవడానికి పుస్తకాలు సమీక్షించవద్దు. ఈ వివరాలు సరిచూసుకోవడానికి అన్ని పరీక్షలూ ముగిసిన తర్వాత కావాల్సినంత సమయం ఉంటుంది.
- పరీక్షలో చేసిన తప్పు సరిదిద్దుకోవడానికి అవకాశం లేదు. అందువల్ల మర్చిపోండి. ఈ రోజు పరీక్ష ప్రభావం రేపటి దానిపై పడకుండా జాగ్రత్త వహించండి. చిన్న తప్పులు జరిగినా.. మిగిలిన పరీక్షల్లో ఆ పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటూ వీలైనన్ని ఎక్కువ మార్కులు రాబట్టుకోవడానికి ప్రయత్నించండి.

దస్తూరీ

అకడమిక్ పరీక్షల్లో చేతిరాత ప్రాధాన్యం ఎక్కువే. మీ దస్తూరీ అర్థమయ్యేలా ఉండాలి. సరిగా రాయలేనివాళ్లు పదాలు, వాక్యాల మధ్య చిన్న ఖాళీ విడిచిపెట్టాలి. వీలైనంతవరకు కొట్టివేతలు, దిద్దిరాయడం లేకుండా చూసుకోవాలి. అక్షరాలు ముత్యాల్లా ఉండనవసరం లేదు. ప్రభావవంతంగా, అచ్చు తప్పులు, అన్వయ దోషాలు లేకుండా రాస్తే సరిపోతుంది.

సమయం..

ప్రశ్నకు కేటాయించిన మార్కులను బట్టి ఎంత సమయం వెచ్చించాలో నిర్ణయించుకోండి. నిర్ణీత వ్యవధిలో పూర్తయ్యేలా చూసుకోండి. అప్పుడప్పుడు చేతి గడియారాన్ని గమనించండి. ఎక్కువ ఎడిషనల్స్ రాస్తేనే అధిక మార్కులు వస్తాయని భావించవద్దు. ఆ ప్రశ్నకు మించి రాయకూడదు. అందులో ఉపయోగించే కీలక పదజాలం (కీ వర్డ్స్) ముఖ్యం. బాగా అవగాహన ఉందని అనవసరమైన సమాచారం రాస్తే విలువైన సమయం కోల్పోయినట్లే. పరిధి దాటకుండా, పదాడంబరతకు పోకుండా, అడిగిన మేరకే, అవసరమైనంత వరకే రాయండి.

- ఆశావాదంతో ప్రశ్నపత్రాన్ని చదివితే ప్రతి ప్రశ్న మంచి అవకాశంలా కనిపిస్తుంది. చాలా బాగా జవాబులు రాస్తాను అనుకుని ప్రారంభించండి.
- ప్రశ్నపత్రాన్ని జయించడానికి ఒకటే ఆయుధం. అదే ఆత్మవిశ్వాసం. దానికి మించిన అస్త్రం లేదు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకాన్ని కోల్పోవద్దు. ఎందుకంటే విజయానికి అదే కీలకం.
- 'బాగా చదివాను.. కాబట్టి బాగా రాయగలను.. అందువల్ల ఆందోళన చెందాల్సిన పనిలేదు'- ఇలా అనుకుంటే ఒత్తిడి దూరమవుతుంది.
- నిరుత్సాహానికి లోనుకావద్దు. అలాంటి పరిస్థితి వచ్చిన సందర్భాల్లో.. విజయం నాదే అనే సందేశాన్ని మీ మనసుకి పంపండి.

ఈ రెండూ ముఖ్యమే..

ఆహారం తీసుకోకపోతే నేర్చుకున్న విషయాలు గుర్తుకు రావు. వేగంగా రాయలేము. మెదడు చురుకుగా పనిచేయాలంటే గ్లూకోజ్ అందాలి. అందువల్ల ఏమీ తినకుండా, ఖాళీ కడుపుతో పరీక్ష హాల్లోకి వెళ్లవద్దు. ఇడ్లీ, పాలు, అరటిపండు.. ఇలా మీకు నచ్చినవి తినండి. అవసరమైనన్ని నీళ్లు తాగండి. వాతావరణం కొంచెం వేడిగా ఉండొచ్చు కాబట్టి.. సౌకర్యవంతంగా, వదులుగా ఉండే లేత రంగు దుస్తులు ధరించడానికి ప్రాధాన్యం ఇవ్వండి.

పరీక్షలన్నాళ్లూ.. తొందరగా పడుకోవడం, తెల్లవారుజామున లేవడం అలవాటు చేసుకోండి. రాత్రిపూట ఎక్కువ సమయం మేల్కొని చదవడం వల్ల మెదడు చురుకుగా పనిచేయదు. మానసికంగానూ అలసట అనిపిస్తుంది. పరీక్ష హాల్లో ఆహ్లాదంగా, తాజాగా ఉండడానికి రాత్రి వేళల్లో 6- 7 గంటల నిద్ర తప్పనిసరి. ఇలా చేస్తేనే పరీక్ష రాసేటప్పుడు చదివినవన్నీ గుర్తుంటాయి. వంద శాతం మార్కులు మీ సొంతమవుతాయి.

నీట్‌కు అర్హత ఉంటుందా?

నాగార్జున వర్సిటీ నుంచి దూరవిద్యలో బీఎస్సీ (బీజడ్‌సీ) గత ఏడాది పూర్తిచేశాను. ఇంటర్‌లో డిప్లొమా చేశాను. ఇప్పుడు నీట్ రాసి ఎంబీబీఎస్ చదవాలనుకుంటున్నా. నాకు అర్హత ఉందా?

- అశోక్ యాదవ్

■ మీరు డిప్లొమాలో ఏ సబ్జెక్టులు చదివారో చెప్పలేదు. గత సంవత్సరం వరకు నీట్ రాయాలంటే, ఇంటర్మీడియట్‌లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ కచ్చితంగా చదివి ఉండాలి. కానీ, జాతీయ విద్యావిధానం- 2020లో భాగంగా ఈ సంవత్సరం నుంచి నీట్ విద్యార్హతల్లో కొంత వెసులుబాటు కల్పించాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు నిర్ణయించారు. అందులో భాగంగా.. ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మాత్రమే చదివివుంటే, ఆ తర్వాత గుర్తింపు పొందిన బోర్డ్ నుంచి అదనపు సబ్జెక్ట్‌గా బయాలజీ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించినవారినీ నీట్‌కు అనుమతించాలని నిర్ణయించారు. ఇలాంటి విద్యార్థులు విదేశాల్లో ఎంబీబీఎస్ చదవాలంటే, వారి విద్యార్హతలు నిర్ధరిస్తూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు జారీ చేసే ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ అవసరం. నీట్ 2024 నోటిఫికేషన్‌లో పేర్కొన్న విద్యార్హతలు మాత్రమే ప్రామాణికంగా తీసుకొని మీ అర్హతను నిర్ధరించుకోండి. మీరు డిప్లొమాలో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు చదివివుంటే, ఆ డిప్లొమాని, ఇంటర్మీడియట్‌కు సమానంగా ప్రభుత్వం గుర్తించి ఉంటే, మీరు నీట్ రాయడానికి అర్హులు అవుతారు. ఒకవేళ, మీరు డిప్లొమాలో బయాలజీ చదివి ఉండకపోతే, దాన్ని అదనపు సబ్జెక్ట్‌గా చదివి, నీట్‌కి అర్హత సాధించండి. మీ ప్రస్తుత విద్యార్హతలతో నీట్ రాయడానికి అర్హత లేకపోతే, ఇంటర్మీడియట్‌ని బైపీసీతో పూర్తి చేసి నీట్‌కి సన్నద్ధం కండి. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం నీట్ పరీక్ష రాయడానికి గరిష్ఠ వయఃపరిమితి లేదు.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

కళాశాల ప్రాంగణ నియామకాల్లో ఆఫర్ లెటర్ పొందడానికీ, అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకోవడానికీ మధ్య అభ్యర్థులు ఒక సంక్లిష్ట దశలో ఉంటున్నారన్నది నిజం. దీన్ని అధిగమించేందుకు ఆఫర్ లెటర్ అందుకున్నాక ఆరు సూత్రాల ప్రణాళికను అవలంబించాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల సానుకూల ఫలితం సాధించవచ్చు!

ఆఫర్ అందాక... ఆరు సూత్రాలు!

ఐ.టి., కార్పొరేట్ నియామకాల్లో ఇటీవలికాలంలో ఒక ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాంగణ నియామకాల్లో ఎంపికై ఆఫర్ లెటర్ అందుకున్నా అంతిమంగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఉద్యోగార్థి చేతికి చిక్కడం లేదు. ఆరో సెమిస్టర్‌లోనో, ఏడో సెమిస్టర్‌లోనో ఎంపికై ఆఫర్ లెటర్ అందుకుంటున్నాం కానీ ఎప్పుడు చేరాలో సమాచారం మాత్రం రావడం లేదని క్యాంపస్ వదలిపెట్టిన తర్వాత ఉద్యోగార్థులు బాధపడుతున్నారు. ఒకప్పుడు ఇబ్బడిముబ్బడిగా సెలక్షన్స్ చేసేసి కంపెనీలోకి తీసుకున్నా ఆపై ప్రాజెక్టు ఇవ్వకుండా బెంచ్‌పై కూర్చోబెట్టారన్న వ్యాఖ్యలు వినవస్తుండేవి. ఇప్పుడా పరిస్థితి మారింది!

ఆఫర్ లెటర్ తర్వాత అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకోవడమే కష్టసాధ్యమవుతోందంటే.. ఇందుకు కంపెనీలను తప్పు పట్టాల్సిన పనిలేదు. సంస్థలకు కొత్త ప్రాజెక్టులు గగనమవుతున్న నేపథ్యంలో ఏరికోరి ఎంపిక చేసుకోవడంలో తప్పు పట్టాల్సిందేమీ లేదు. ఈ పరిస్థితుల్లో అభ్యర్థివైపు నుంచి అనుసరించాల్సిన ఆరు సూత్రాలేమిటో తెలుసుకుందాం. .

1. ఏది కావాలో తెలుసుకో, అది నేర్చుకో

ఆఫర్ లెటర్ వచ్చిన తర్వాత అభ్యర్థి సంబరపడిపోకుండా ఒక వాస్తవాన్ని గుర్తించాలి. తాను ఎంపికైన కంపెనీకి కావలసిన మౌలిక అర్హతలు దాటి వచ్చినందువల్లే అవకాశం ఇచ్చారు తప్ప, నిత్య ఉద్యోగ విధులకు కావాల్సిన నైపుణ్యాలు వేరుగా ఉంటాయని గ్రహించాలి. ఇందుకు కొంత కసరత్తు చేసి కంపెనీ వెబ్‌సైట్, కంపెనీ ప్రస్తుత ఉద్యోగులు, తన కంటే ముందు ఎంపికైన సీనియర్ల ద్వారా కంపెనీలో రాణించేందుకు ఎటువంటి నైపుణ్యాలు కావాలో తెలుసుకోవాలి. కంపెనీకి ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు, ఉపయోగిస్తున్న టెక్నాలజీని గుర్తించడం వల్ల అభ్యర్థి తాను ఏ దిశగా సాధన చెయ్యాలో తెలుసుకోవచ్చు. ఎటువంటి స్వల్పకాలిక కోర్సులు చెయ్యాలో స్పష్టత ఏర్పరుచుకోవచ్చు. వీటిని నేర్చుకుంటే ఉద్యోగంలో చేరాక కేటాయించిన పనిని చేయడానికి సిద్ధంగా ఉండటం సులువు అవుతుంది.

2. ఆకట్టుకునేలా అంగీకార లేఖ

ఆఫర్ లెటర్ అందుకున్నాక ఏ రకమైన స్పందనా ఉద్యోగార్థి నుంచి లేకపోతే అది దేనికి సంకేతం? కొలువు పట్ల అంతగా ఆసక్తిగా లేరని పరోక్షంగా సంకేతం పంపినట్లే కదా! అందుకే ఆఫర్ లెటర్ అందుకున్న తర్వాత దాన్ని పంపిన ఆఫీసర్‌కు గానీ, హెచ్.ఆర్. శాఖకు గానీ చక్కటి అంగీకార లేఖ రాయాలి. దీనిలో కంపెనీ గురించి నాలుగు మంచి మాటలు రాసి, తాను అందులో చేరబోతున్నందుకు తన ఆనందాన్ని తెలిపితే బాగుంటుంది. అదే లేఖలో కంపెనీ ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్టులను ప్రస్తావించి, తాను కొత్తగా నేర్చుకున్న నైపుణ్యాలను పేర్కొనడం వల్ల హెచ్.ఆర్. శాఖ ఉద్యోగార్థి చొరవకు సంతృప్తి చెందుతుంది. ఇంకా అదే లేఖలో... తాను చేరేందుకు పట్టే సమయాన్ని తెలియజేయమని కోరుతూ ఆ వ్యవధిలో నేర్చుకోవాల్సిన మరిన్ని నైపుణ్యాలను సూచించమని కోరవచ్చు. దీనివల్ల ఉద్యోగార్థి ఉత్సాహాన్నీ, నూతన నైపుణ్యాలను నేర్చుకోవడం పట్ల ఉన్న ఆసక్తినీ కంపెనీ తప్పక అభినందిస్తుంది.

3. దరఖాస్తు చేసిన ఇతర కంపెనీలకు లేఖ

ఒక కంపెనీ నుంచి అభ్యర్థి ఆఫర్ లెటర్ అందుకొని, అందులోనే చేరాలని నిర్ణయించుకున్నాక తాను దరఖాస్తు చేసిన/ క్యాంపస్ సెలక్షన్స్‌కు హాజరైన ఇతర కంపెనీలకు లేఖ రాసే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలి. తాను ఎంపికైన కంపెనీని ప్రస్తావిస్తూ పోటీపడిన ఇతర కంపెనీలకు కృతజ్ఞతలు తెలుపుతూ మెయిల్ రాయవచ్చు. తాను ఆఫర్ పొందిన కంపెనీ పట్ల సానుకూల వ్యాఖ్యలు జోడిస్తూ, ఇతర కంపెనీల పట్ల కూడా అదే తరహా భావనను వ్యక్తం చేయాలి. దీనివల్ల ఆయా కంపెనీలు ఉద్యోగార్థితో ఉత్తర ప్రత్యుత్తరాలు ఇకపై జరపవు. అదే సమయంలో ఉద్యోగార్థి బాధ్యతాయుతంగా స్పందించినందుకు సదరు కంపెనీలు కృతజ్ఞత తెలిపే అవకాశముంది. దీనివల్ల ఉద్యోగార్థికి ఒక సౌలభ్యం ఉంది. భవిష్యత్తులో తాను ఆధారపడ్డ కంపెనీనుంచి అనుకోని కారణాలవల్ల అపాయింట్‌మెంట్ ఆర్డరు రాకపోతే, తిరిగి ఆ పాత కంపెనీలకు ఆఫర్ కోసం లేఖ రాసే నైతిక ఆస్కారం ఏర్పడుతుంది.

4. నెట్‌వర్కింగ్ పెంపొందించుకోవాలి

ఐ.టి., కార్పొరేట్ రంగంలో ప్రవేశించి దశాబ్దాల పాటు ఒడుదొడుకులు లేకుండా రాణించాలంటే పరిచయాలు (నెట్‌వర్కింగ్) అవసరం. అందుకు ఆఫర్ లెటర్ మరింత నాంది పలకాలి. అభ్యర్థి తనతోపాటు అదే కంపెనీకి ఎంపికైన వారితో పరిచయాలు పెంచుకోవాలి. తరచూ సోషల్ మీడియా ద్వారా టచ్‌లో ఉండాలి. దీనివల్ల ఎప్పటికప్పుడు ఏది జరుగుతోందో, తనలాగా కంపెనీకి ఎంపికైన వారికి ఏదైనా సమాచారం వస్తోందో తెలుస్తుంటుంది. ఉదాహరణకు తన సాటి అభ్యర్థికి అపాయింట్‌మెంట్ లెటర్ వచ్చినట్లయితే తాను కూడా కంపెనీని సంప్రదించవచ్చు. అదేవిధంగా కంపెనీలో ఇప్పటికే పనిచేస్తున్న తన సీనియర్లు ఎవరైనా ఉంటే గుర్తించి వారితో పరిచయాలు పెంచుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

5. తరచూ సంప్రదింపులు

ఆఫర్ లెటర్ అందుకున్న తర్వాత కంపెనీ మేనేజర్‌ని తరచూ సంప్రదిస్తూ ఉండాలి. కంపెనీ గురించి సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ కంపెనీలో తరచూ టచ్‌లోకి వెళ్లవచ్చు. ఉదాహరణకు ఇటీవల ఒక ప్రముఖ ఐ.టి. కంపెనీ తన ఉద్యోగుల్లో రెండు లక్షలమందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అదే కంపెనీకి ఎంపికైన ఉద్యోగార్థి ఆ విషయాన్ని ఉటంకిస్తూ నేటి అవసరాలకు తగిన టెక్నాలజీని నేర్చిస్తున్న కంపెనీలో తాను కూడా భాగస్వామిని కానున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మెయిల్ ఇవ్వవచ్చు. దీనివల్ల ఉద్యోగార్థి కంపెనీ పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాడని ఆ మేనేజర్‌కు సదభిప్రాయం ఏర్పడుతుంది. తాము నేర్చబోయే కొత్త సాంకేతిక పరిజ్ఞానం పట్ల కూడా ఉద్యోగార్థి ఆసక్తిగా ఉన్నాడని స్పష్టమవుతుంది.

6. మార్పునకు సిద్ధమని తెలపాలి

ఆఫర్ లెటర్ అందుకున్నాక కొన్ని సందర్భాల్లో ఎంతకీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందని పరిస్థితి ఎదుర్కొనవలసి రావచ్చు. దీనికి కంపెనీ వైపు నుంచి కొన్ని అంతర్గత కారణాలుంటాయి. కంపెనీ తొలుత ఒక భారీ ప్రాజెక్టు ఆశించి ఫ్రెషర్స్‌ని పెద్ద ఎత్తున నియమించడానికి సంసిద్ధమై ఉండవచ్చు. కానీ కొన్ని కారణావల్ల ఆ కంపెనీకి సదరు ప్రాజెక్టు దక్కకపోవచ్చు. ఫలితంగా ఎంపికైన ఫ్రెషర్స్‌కి కంపెనీ హెచ్.ఆర్. శాఖ నుంచి రిగ్రెట్ లెటర్ రావచ్చు. దీన్ని చూసి ఉద్యోగార్థులు హతాశులు అవడం కంటే చురుగ్గా స్పందించాలి.

కంపెనీ రిగ్రెట్ లెటర్‌కి సమాధానమిస్తూ కంపెనీ ఆశించిన ప్రాజెక్టుకు బదులు మరొక ప్రాజెక్టులో తన సేవలు అందించేందుకూ.. అందుకు కావలసిన కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నాననీ తెలుపవచ్చు. కంపెనీకి మరొక కొత్త ప్రాజెక్టు వచ్చేవరకు నిరీక్షిస్తానని కూడా మెయిల్లో సమాచారం ఇవ్వవచ్చు. దీనివల్ల ఉద్యోగార్థి సానుకూల ప్రతిస్పందనను కంపెనీ హెచ్.ఆర్. విభాగం గుర్తిస్తుంది. ఇటువంటి అభ్యర్థి వల్ల కంపెనీకి ఉపయోగం ఉంటుందని ఆ విభాగం భావిస్తే ఉద్యోగార్థికి త్వరలోనే మరొక ఉద్యోగం దక్కవచ్చు.

- యన్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వైజాగ్, హైదరాబాద్, విజయవాడల్లో

ఫీల్డ్ సేల్స్

సంస్థ: అవివమ్ సర్వీసెస్
స్టైపెండ్: ఒకే మొత్తంలో రూ.30,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 29
అర్హతలు: బిజినెస్ రిసెర్చ్, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంఎస్-ఎక్సెల్, నెగోషియేషన్, అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్ పిచ్
internshala.com/i/4b8ad7

వర్క్ ఫ్రమ్ హోమ్

మోషన్ గ్రాఫిక్స్

సంస్థ: ఫైల్ స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: మార్చి 1
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ప్రీమియర్ ప్రో నైపుణ్యాలు
internshala.com/i/88a9c0

ఈమెయిల్ మార్కెటింగ్

సంస్థ: లాటెక్
స్టైపెండ్: నెలకు రూ.5,000-7,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: కేన్వా, కంటెంట్ మార్కెటింగ్, కాపీ రైటింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, ఈమెయిల్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
internshala.com/i/3f4a01

గ్రీవా క్యాపిటల్‌లో

1. గ్రాఫిక్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.4,000-6,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, కేన్వా, కోరల్‌డ్రా, వీడియో ఎడిటింగ్
internshala.com/i/2b92e9

2. సోషల్ మీడియా మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,000-6,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ యూట్యూబ్ యాడ్స్ నైపుణ్యాలు
internshala.com/i/8a8546

3. కంటెంట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.3,000-6,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: బ్లాగింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్ పాయింట్, సెర్చ్ ఇంజిన్ మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/d67aee

4. బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

స్టైపెండ్: నెలకు రూ.4,000-6,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: క్లయింట్ రిలేషన్‌షిప్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/c29d45

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: హలోబిజ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 4
అర్హతలు: కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/bc96b8

ఆపరేషన్స్

సంస్థ: రోస్‌లిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్సెప్ట్స్ (ఓపీసీ) స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: మార్చి 3
అర్హతలు: ఆపరేషన్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/9f41da

మెకానికల్ ఇంజినీరింగ్

సంస్థ: బిజోన్ ట్రేడింగ్ (జెనోటెక్)
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: మార్చి 3
అర్హతలు: 3డీస్ మ్యాక్స్, యాన్సిస్, ఆటోక్యాడ్, ఆటోడెస్క్ ఫ్యూషన్ 360, ఆటోడెస్క్ ఇన్వెంటర్, ఇంజినీరింగ్ డ్రాయింగ్, కీషాట్, సాలిడ్‌వర్క్స్ నైపుణ్యాలు
internshala.com/i/4df4eb

2డీ యానిమేషన్

సంస్థ: ఇంటెసమ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 3
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, అడోబ్ క్రియేటివ్ సూట్, యానిమేషన్, ఆడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/438366

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎన్‌టీపీసీ, న్యూదిల్లీలో డిప్యూటీ మేనేజర్‌లు

న్యూదిల్లీలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ - ఒప్పంద ప్రాతిపదికన 60 డిప్యూటీ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: ఎలక్ట్రికల్ ఎర్షన్, మెకానికల్ ఎర్షన్, సీ అండ్ ఐ ఎర్షన్, సివిల్.
దరఖాస్తు ముగింపు తేదీ: 08-03-2024
వెబ్‌సైట్: https://careers.ntpc.co.in/recruitment

వాక్-ఇన్

ఈఎస్‌ఐసీ హాస్పిటల్‌లో సీనియర్ రెసిడెంట్‌లు

గుజరాత్ రాష్ట్రం వాపిలోని ఈఎస్‌ఐసీ హాస్పిటల్- ఒప్పంద ప్రాతిపదికన 13 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
విభాగాలు: అనస్థీషియా, ఐ, మెడిసిన్, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, రేడియాలజీ, సర్జరీ.
అర్హత: సంబంధిత విభాగంలో పీజీ లేదా పీజీ డిప్లొమాతో పాటు పని అనుభవం.
వయసు: 45 ఏళ్లు మించకూడదు.
ఇంటర్వ్యూ తేదీ: 07-03-2024.
ప్రదేశం: ఈఎస్‌ఐసీ హాస్పిటల్, వాపి, వాల్సాద్ జిల్లా, గుజరాత్.
వెబ్‌సైట్: https://vapihospital.esic.gov.in/

సెయిల్‌లో కొలువులకు సిద్ధమేనా?

మహారత్న కేటగిరీకి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ.. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) 314 ఆపరేటర్ కమ్ టెక్నీషియన్ (ట్రెయినీ)- (ఓసీటీటీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఎంపికైనవారిని దేశవ్యాప్తంగా ఉన్న సెయిల్ కర్మాగారాలు/ యూనిట్లు/ గనుల్లో ఎక్కడైనా నియమిస్తారు.

ఓసీటీటీ- మెటలర్జీ-57 పోస్టులు, ఎలక్ట్రికల్-64, మెకానికల్-100, ఇన్‌స్ట్రుమెంటేషన్-17, సివిల్-22, కెమికల్-18, సిరామిక్-06, ఎలక్ట్రానిక్స్-08, కంప్యూటర్/ఐటీ-20, డ్రాఫ్ట్స్‌మెన్-02 ఖాళీలు ఉన్నాయి.

దరఖాస్తు చేయాలంటే... పదోతరగతితో పాటు.. మెటలర్జీ/ ఎలక్ట్రిక